# BOARD OF INTERMEDIATE EDUCATION (AP)

## HALF YEARLY EXAMINATIONS - 2021

## SENIOR INTER TELUGU

## MODEL PAPER

**Time: 3 Hours** **Max.Marks: 100**

**I. కింది పద్యాల్లో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి.** **1 × 8 = 8**

1. వెలయంగ నశ్వమేధం
బులు వేయును నొక్క సత్యమును నిరుగడలం
దుల నిడి తూఁపంతిగ సత్యము
వలనన ములు సూపు గౌరవంబున పేర్మిన్

2. ఉరుతరాటవి లోన మహోగ్రతపము
వాయు దేవుని గుఱించి వరుసఁ జేసి
యంజ నా దేవి గనియె నన్నర్థితోడ
నర్కజుని మంత్రి, హనుమంతుఁడనెడు వాఁడ

**II. కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

1. సత్యప్రాశస్త్యాన్ని గురించి శకుంతల ఏమని పలికింది?
2. సీతాదేవి తన సందేశాన్ని హనుమతో ఏమని వివరించింది.

**III. కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

1. అర్థ సంకోచ, వ్యాకోచాల గురించి తెలపండి.
2. చాటు పద్యాల్లో ప్రజా జీవనాన్ని వివరించండి.

**IV. కింది ప్రశ్నల్లో రెండింటికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **2 × 5 = 10**

1. 'తెరచిన కళ్లు' నాటికలో డాక్టర్ కళ్లను సత్యం తెరిపించిన విధానాన్ని వివరించండి.
2. 'తెరచిన కళ్లు' నాటికలో డాక్టర్ పాత్ర స్వభావాన్ని తెలియజేయండి.
3. 'ఆశ ఖరీదు అణా' నాటిక సారాంశాన్ని రాయండి.
4. 'ఆశ ఖరీదు అణా' నాటికలో కృష్ణవేణి పాత్ర స్వభావాన్ని వివరించండి.

**V. కిందివాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

1. దుర్మతి కిహముం బరముఁ గలదె
2. ఇట్టుల సత్యభాషణం బుచితించే
3. విన్న వింపుము సత్య సంపన్న! నీవు
4. సౌమిత్రికిఁ జెప్పవయ్య సాహసి వర్యా!

**VI. కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **2 × 3 = 6**

1. పురుషుడి కార్యాలను ఎల్లప్పుడు చూసేవి ఏవి?

2. భార్యను ఎలా గౌరవించాలని శకుంతల పేర్కొంది.

3. శ్రీరాముడి రూపాన్ని హనుమ ఏ విధంగా వర్ణించాడు?

4. శ్రీరాముడి వీరత్వాన్ని తెలపండి.

**VII. కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **$2 \times 3 = 6$**

1. అర్థ విపరిణామంలో వ్యాకోచం గురించి రాయండి.

2. అర్థ విపరిణామంలో సంకోచం గురించి రాయండి.

3. ఖడ్గ తిక్కనకు సంబంధించిన చాటు వృత్తాంతాన్ని తెలపండి.

4. అడిదము సూరకవి చాటు పద్యాన్ని వివరించండి.

**VIII. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.** **$6 \times 1 = 6$**

1. నన్నయ్యకు గల బిరుదులేవి?

2. శకుంతలను పెంచిన తండ్రి ఎవరు?

3. నన్నయ్య రచించిన వ్యాకరణ గ్రంథం పేరేమిటి?

4. మొల్ల తన రామాయణాన్ని ఎవరికి అంకితం ఇచ్చింది?

5. అర్క సంభవుడు అంటే ఏమిటి?

6. హనుమంతుడి తల్లి పేరేమిటి?

**IX. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.** **$6 \times 1 = 6$**

1. చార అనే పదానికి పూర్వకాలంలో గల అర్థమేమిటి?

2. పూర్వకాలంలో వ్యవసాయం అంటే అర్థమేమిటి?

3. నేటి కాలంలో నారదుడు అంటే అర్థమేమిటి?

4. చాటువులను తెలుగులోకి తెచ్చిన వారెవరు?

5. చాటువు అంటే ఏమిటి?

6. ఖడ్గ తిక్కన ఎవరి తరపున యుద్ధం చేశాడు?

**X. కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానం రాయండి.** **$5 \times 1 = 5$**

1. సర్వనామం అంటే ఏమిటి?

2. అవ్యయం అంటే ఏమిటి?

3. నామవాచకం అంటే ఏమిటి?

4. క్రియ అంటే ఏమిటి?

5. విశేషణం అంటే ఏమిటి?

6. ‘గులాబి అందమైన పువ్వు’ దీనిలో విశేషణం?

**XI. కింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానం రాయండి.** **$5 \times 1 = 5$**

1. సామన్య వాక్యం అంటే ఏమిటి?

2. వాక్యాలు స్థూలంగా ఎన్ని రకాలు?

3. వాక్యం అంటే ఏమిటి?

4. సామాన్య వాక్యానికి ఉదాహరణ రాయండి.

5. యోగ్యత అంటే ఏమిటి?

**XII. కిందివాటిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.** **1 × 6 = 6**

1. శార్దూలం

2. కందం

3. ద్విపద

4. ముత్యాలసరాలు

**XIII. కింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానం రాయండి.** **6 × 1 = 6**

1. ఇంద్ర గణాలేవి?

2. ప్రాస అంటే ఏమిటి?

3. తేటగీతిలోని గణాలేవి?

4. ఉపజాతుల్లో ఏ నియమం ఉండదు?

5. కంద పద్యంలో వాడే గణాలేవి?

6. ఉత్పలమాలలోని గణాలేవి?

**XIV. కిందివాటిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.** **1 × 6 = 6**

1. ఛేకానుప్రాస

2. రూపక అలంకారం

3. యమకం అలంకారం

4. అతిశయోక్తి అలంకారం

**XV. కింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానం రాయండి.** **6 × 1 = 6**

1. 'సంసార సాగరం' దీనిలో అలంకారాన్ని తెలపండి.

2. అలంకారాలు ఎన్ని రకాలు? అవి ఏవి?

3. శబ్దాలంకారం అంటే ఏమిటి?

4. వలె, పోలె, అట్లు, లాగ లాంటి పదాలను ఏమంటారు?

5. ఉపమానం అంటే ఏమిటి?

6. సమాన ధర్మం అంటే ఏమిటి?

**XVI. కింది పద్యాన్ని 1/3వ వంతుకు సంక్షిప్తీకరించండి.** **1 × 6 = 6**

రాజకీయంగా, సాంఘికంగా, ఆర్థికంగా, నైతికంగా అణచివేతకు గురైంది స్త్రీ. మహిళల ఆవేదన, ఆక్రోశాన్ని, ఆగ్రహాన్ని సాహిత్యం ద్వారా అక్షరీకరిస్తే దాన్ని స్త్రీవాద సాహిత్యం అంటారు. తమ తల్లిదండ్రులే తమను చిన్నచూపు చూడటం, సోదరులు తమ మీద పెత్తనం చెలాయించడం, సమాజం విధించే ఆంక్షలు, అత్తవారింటికి పంపాలనే తల్లిదండ్రుల ఆరాటం, అత్తింట్లో అవమానాలు, ఇంటి చాకిరీ, పిల్లల ఆలనా పాలనా, భర్త వేదింపులు, అత్తమామల సాధింపులు, ఆడబిడ్డల ఆరళ్లు, చివరకు తమ పిల్లలు కూడా తమను పనికిరాని వారి కింద జమకట్టడం ద్వారా స్త్రీల జీవితాన్ని దుర్భరం చేశారు. మన దేశంలో ఆంగ్లేయుల పాలన వల్ల వచ్చిన కొన్ని పరిణామాలు, కొంత మంది భారతీయ సంఘసంస్కర్తల కృషి వల్ల భారతీయ మహిళల ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది. తమ సమస్యలకు తామే పరిష్కారాలను వెతుక్కో గల స్థైర్యం, పురుషాధిపత్య భావజాలాన్ని ధిక్కరించే ధైర్యం స్త్రీలకు కొంత అలవడింది.

రచయిత: ఎం.మహేశ్వర నాయుడు